క్లుప్తంగా

సొంత గూటికి చేరిన జన్ను


పార్టీలోకి ఆహ్వానిస్తున్న కంచర్ల కృష్ణారెడ్డి

చండూరు : మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ఎండీ జన్ను తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. ఇటీవల బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన ఆయన..టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చెల్లమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వడ్డెపల్లి భాస్కర్ సాగర్, నాయకులు అనంత నర్సింహ, దేవా, బొమ్మకంటి శేఖర్, కర్నాటి శ్రీనివాస్, అశోక్, రాజు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్రానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి


ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

శాలిగౌరారం : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రతిఒక్కరూ ఉద్యమించాలని పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందూరు సాగర్ అన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 92వ వర్ధంతి సందర్భంగా మండలంలోని మాధారంకలాన్ గ్రామంలో బుధవారం రాత్రి పీవైఎల్, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో ఆయన మాట్లాడారు. పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు అంబటి చిరంజీవి, మండల అధ్యక్షుడు బొడ్డు సతీష్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి పోలె పవన్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బొంగరాల నర్సింహ, ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి అంబటి వెంకన్న, అరుణోదయ డివిజన్ నాయకుడు పిట్టల అనిల్ పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ


భూమి పూజ చేస్తున్న సర్పంచ్ అంజమ్మ

కనగల్ : ఉపాధి హామీ నిధులు రూ.20 లక్షలతో నిర్మించనున్న నూతన పంచాయతీ భవనానికి పర్వతగిరి సర్పంచ్ చనగాని అంజమ్మ రామచంద్రుగౌడ్ గురువారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చనగాని యాదగిరిగౌడ్, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు చనగాని నాగరాజుగౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు రామకృష్ణ, ఉప సర్పంచ్ సైదమ్మ, నకిరేకంటి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు నిత్యావసర సరుకుల పంపిణీ



సరుకులు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

నకిరేకల్ : రంజాన్ సందర్భంగా హైదరాబాద్ సహాయత ట్రస్ట్ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలో గురువారం రాత్రి 200 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు, బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకుడు అబ్దుల్ రషీద్ మహ్మద్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా రంజాన్ సందర్భంగా నిరుపేద కుటుంబాలను ఆదుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ యాజమాన్యం మహ్మద్ సయిద్, అబ్దుల్ రషీద్, హలీం, ఫహీం పాల్గొన్నారు.

ధాన్యం కేంద్రాలను ప్రారంభించాలి

నకిరేకల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మందారి డేవిడ్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. నకిరేకల్‌లో యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో గురువారం జరిగిన అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే జిల్లాలో వరి కోతలు మొదలయ్యాయని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు జ్వాలా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి, నాయకులు సిలివేరు జానయ్య, ముసుగు సత్తిరెడ్డి, అనంతరెడ్డి, కల్లూరి అయోధ్య, పజ్జూరు ఉపేంద్ర. బూరుగు సత్తయ్య దేవరకొండ జానీ, వెంకటేశం పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డేవిడ్‌కుమార్

వైభవంగా రాములోరి కల్యాణం


నకిరేకల్ : వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


మునుగోడు : కొంపల్లిలో శ్రీసీతారాముల కల్యాణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలో శ్రీరామ నవమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ రోడ్డులోని వీటీ కాలనీ శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. కౌన్సిలర్ రావిరాల పూజిత వెంకటేశ్వర్లు, నూకల జైపాల్‌రెడ్డి, గోపాలకృష్ణ, ప్రభాకర్, లింగారెడ్డి, నాగులవల్లి శ్యామ్‌సుందర్, రామచంద్రయ్య, కృష్ణమాచారి, తిరుమలనాథ్, కిరణ్, బీజేపీ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, కన్మంతరెడ్డి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం బజార్‌లో..
పట్టణంలోని ప్రకాశం బజార్‌లో వర్తక వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సీఐలు ఆదిరెడ్డి, గోపి, శ్రీనివాస్, వ్యాపారులు జగిని వెంకన్న, గార్లపాటి గిరి, శ్రీను, మల్లేష్, మధు, చంటి తదితరులు పాల్గొన్నారు.

వివేకానందనగర్‌లో..
నల్లగొండ పట్టణంలోని శ్రీ రామాంజనేయ ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. బీజేపీ నాయకులు బండారు ప్రసాద్, మొరిశెట్టి నాగేశ్వర్‌రావు, బొజ్జ నాగరాజు, హేమ నాయక్, మోహన్‌సింగ్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆవుల శ్రీనివాస్, యాట మధుసూదన్‌రెడ్డి, పున్నపురాజు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

అలకాపురి కాలనీలో..
మిర్యాలగూడ రోడ్డు అలకాపురి కాలనీలో గల కమ్యూనిటీ హాల్‌లో సీతారాముల కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామిఅమ్మవార్ల ఊరేగింపు నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు వల్లపురెడ్డి కోటిరెడ్డి, కాలనీవాసులు కాశయ్య, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

ఆనంద్‌నగర్‌లో..
ఆనంద్‌నగర్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ సభ్యులు యాద వాసుదేవ, మహేందర్, సూర్యనారాయణ, తండు పిచ్చయ్య, యాదగిరిరెడ్డి, మారం గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గంధంవారి గూడెంలో..
మున్సిపాలిటీ పరిధిలోని గంధంవారి గూడెంలో సామీరి పంచానన దివ్యపీఠం ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణం గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ అర్చకుడు వేదాంతం రామకృష్ణ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకల్లో ఆచార్య భగవాన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ : అన్నెపర్తి బెటాలియన్‌లో శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. కమాండెంట్ సాంబయ్య, అదనపు కమాండెంట్ రామకృష్ణ, చంద్రశేఖర్, అశోక్, సారంగపాణి, యుగేందర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తిలో..
తిప్పర్తి మండల కేంద్రంలోని రామాలయం, బీసీ సంఘాల ఆధ్వర్యంలో రైతు వేదికలో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి పాల్గొని స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం నూకలవారిగూడెం, జంగారెడ్డిగూడెం, కేశరాజుపల్లి హ్యాపీ హోమ్స్‌లో జరిగిన వేడుకలకు హాజరై పూజలో పాల్గొన్నారు. తిప్పర్తి సర్పంచ్ రొట్టెల రమేష్, మాజీ సర్పంచ్ మోష, గుండా సత్యనారాయణ పాల్గొన్నారు.

గడ్డి కొండారంలో..
తిప్పర్తి మండలం గడ్డికొండారం గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో గురువారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకుడు పిల్లి రామరాజుయాదవ్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు మేరెడ్డి యాదగిరిరెడ్డి, కంచర్ల రవీందర్‌రెడ్డి, రిటైర్డ్ టీచర్ మేరెడ్డి యాదగిరిరెడ్డి, కుంభం రాంరెడ్డి, కంచర్ల మోహన్‌రెడ్డి, వంగాల భూపాల్‌రెడ్డి, మల్లయ్య, మేరెడ్డి శేఖర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి పాల్గొన్నారు.

నకిరేకల్ : శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణ వేడుకలు నకిరేకల్‌లో గురువారం కనులపండుగగా జరిగాయి. నకిరేకల్ మార్కెట్ రోడ్డులోని శివాంజనేయ, అభయాంజనేయస్వామి, ఐశ్వర్యసాయి, వేంకటేశ్వర, గీతామందిరం, తాటికల్ రోడ్డులోని సీతారామ మందిరంలో శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. నోమల గ్రామంలోని శ్రీ కోదండరామ ఆలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, టీపీసీసీ నేత దైద రవీందర్‌లు వేర్వేరుగా పాల్గొన్నారు. మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ ఆయా ఆలయాల చైర్మన్లు పైళ్ల శశిధర్‌రెడ్డి, కాసం లింగయ్య, బోనగిరి వెంకటేశ్వర్లు, గజ్జల సూర్యప్రకాశ్, కౌన్సిలర్లు కందాల భిక్షంరెడ్డి, చెవుగోని రజిత శ్రీను, రాచకొండ సునీల్, గాజుల సుకన్య, పల్లె విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని కురుమర్తి, కట్టంగూర్, అయిటిపాముల, కుమ్మరిగూడెం, పందెనపల్లి, ఇస్మాయిల్‌పల్లి, మాణిక్యాలమ్మగూడెం, బొల్లేపల్లి, ఈదులూరు, చెర్వుఅన్నారం, కల్మెరతోపాటు పలు గ్రామాల్లో గురువారం సీతారాముల కల్యాణోత్సవం కనులపండువగా నిర్వహించారు. ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, జెడ్పీటీసీ తరాల బలరాములుయాదవ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, సుధీర్‌రెడ్డి, పసుల సైదులు, భిక్షపతి, దైద రవీందర్, పెద్ది సుక్కయ్యగౌడ్, లింగస్వామి, రెడ్డిపల్లి సాగర్ తదితరులున్నారు.

కేతేపల్లి : మండలంలోని బండపాలెం, కేతేపల్లి, భీమారం, చీకటిగూడెం, కొర్లపహాడ్ తదితర గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. బండపాలెం గ్రామంలో ఆలయ కమిటీ చైర్మన్ మారం మీనారెడ్డి ఆధ్వర్యంలో కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కేతేపల్లిలో ఆలయ కమిటీ చైర్మన్ అలుగుబెల్లి కేశవరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు. బండపాలెం గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, కేతేపల్లి జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్, ఇనుపాముల శివాలయ కమిటీ చైర్మన్ కానుగు యాదగిరి, ఎ.జోగిరెడ్డి, పగడాల గంగయ్య, చందా సైదులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : మండల కేంద్రంతోపాటు ఉరుమడ్ల, వెలిమినేడు, వట్టిమర్తి, గుండ్రాంపల్లి గ్రామాల్లో గురువారం శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఉరుమడ్ల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ డాక్టర్ మందుగుల విజయ్‌కుమార్, చౌటుప్పల్ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అలివేలు దంపతులు పాల్గొని పూజలు చేశారు. చిట్యాల శివాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో శ్రీసీతారాములకు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పట్టు వస్త్రాలు అందజేశారు. పెద్దకాపర్తి గ్రామంలో నిర్వహించిన కల్యాణోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆ గ్రామానికి చెందిన నీలకంఠం నరేష్-కావ్య దంపతులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వట్టిమర్తిలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో అర్చకులు భీష్మాచారి, ఆలయ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణోత్సవం నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్యయాదవ్, వనమా వెంకటేశ్వర్లు, రంగా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శాలిగౌరారం : శ్రీరామనవమి వేడుకలు గురువారం శాలిగౌరారం మండలంలో ఘనంగా జరిగాయి. గురుజాల రామాలయంలో జరిగిన స్వామి వారి కల్యాణోత్సవానికి వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కందుకూరి భీష్మాచారి-కళావతి దంపతులు పులిహోర, వెంపటి జయలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె భర్త రాములు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.


చిట్యాల మున్సిపల్ కేంద్రంలో..


కేతేపల్లిలో ..


తిప్పర్తి మండలం గడ్డికొండారంలో..


నకిరేకల్ : వేడుకల్లో పాల్గొన్న వేముల వీరేశం

ఆలయ ధర్మకర్త మారం సువర్ణ, సర్పంచ్ గుండా శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ మారం వేణుగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ అలకుంట్ల వెంకన్న, మారం శత్రుఘ్నారెడ్డి, గోనారెడ్డి, భరత్‌రెడ్డి, వెంకటాచారి, భీష్మాచారి, మూఢ రమేష్ పాల్గొన్నారు.

కనగల్ : మండలంలోని పగిడిమర్రి, ఎం గౌరారం, కనగల్, బోయినపల్లి గ్రామాల్లో శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆలయ చైర్మన్లు, కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో హాజరై కల్యాణ మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు.

మునుగోడు : మండల వ్యాప్తంగా గురువారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల కల్యాణానికి ఆయా గ్రామాల భక్తులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. కొంపల్లి గ్రామ హనుమాన్ ఆలయం వద్ద నిర్వహించిన సీతారాముల కల్యాణానికి మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మునుగోడు శివరామ క్షేత్రంతోపాటు చీకటిమామిడి రామాలయం వద్ద కల్యాణం అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, జెడ్పీటీసీ నారబోయిన స్వరూపరాణిరవి, ఎస్ఐ డి.సతీష్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంతోపాటు రాంరెడ్డిపల్లి పరిధిలోని తానేదారుపల్లి, మేటిచందాపురం పరిధి ఇందుర్తి, శివన్నగూడ గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తానేదారుపల్లిలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, ఆయా గ్రామాల, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


కల్యాణంలో పాల్గొన్న అన్నెపర్తి బెటాలియన్ సిబ్బంది


గంధంవారిగూడెంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


తిప్పర్తి మండలంలోని నూకలవారిగూడెంలో పూజలో పాల్గొన్న బీఆర్‌ఎస్ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి


కట్టంగూర్ : మాణిక్యాలమ్మగూడెంలో..


కనగల్ : ఎం గౌరారం గ్రామంలో ..


శాలిగౌరారం : గురజాలలో..

హర్యానా గవర్నర్ దత్తాత్రేయకు సన్మానం


గవర్నర్‌ను సన్మానిస్తున్న నాయకులు

కేతేపల్లి : భద్రాచలంలో జరిగిన శ్రీరామనవమి వేడుకలకు హాజరైన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ గురువారం తిరిగి హైదరాబాద్‌కు వెళ్లే క్రమంలో మార్గమధ్యలో కేతేపల్లి వద్ద ఆగారు. ఈసందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు దత్తాత్రేయకు సాదరంగా ఆహ్వానం పలికి బొకేలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం ఏడాది క్రితం అనారోగ్యంతో మృతి చెందిన బీజేపీ జిల్లా నేత అయితగోని అంజయ్యగౌడ్ నివాస గృహానికి వెళ్లి నివాళులర్పించారు. అంజయ్య భార్య, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు అనితతో పాటు, కుటుంబ సభ్యులను దత్తాత్రేయ పరామర్శించారు. అక్కడే అల్పాహారం చేసిన దత్తాత్రేయ అనంతరం హైదరాబాద్‌కు వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ ప్రదీప్‌కుమార్, జిల్లా కార్యదర్శి మండల వెంకన్న, జిల్లా మాజీ అధ్యక్షుడు వీరెళ్ళి చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు రాచకొండ గోపి, నాయకులు మైల నర్సింహ, టి.నర్సింహాచారి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుడు మృతి

శాలిగౌరారం : మండలంలోని అడ్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అక్కెనపల్లి వెంకన్న(61) అనారోగ్యానికి గురై ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందారు. గురువారం గ్రామంలోని ఆయన నివాసంలో వెంకన్న మృతదేహం వద్ద మాజీ వైస్‌ఎంపీపీ భూపతి అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నిమ్మల కృష్ణ, బోడ విజయ్, దానయ్య, గోపాలు, చిత్తలూరి లింగయ్య, గోనె మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, గుండ్లపల్లి యాదగిరి, కన్నె వెంకన్న తదితరులు ఉన్నారు.

బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని శ్రీరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలువర్తి యాదగిరి, ఆలయ ఈఓ చిట్టెడి వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్‌రావు, అంథోల్ మైసమ్మ దేవాలయ చైర్మన్ సిద్దిపేట శేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, బీఆర్‌ఎస్ మండలఅధ్యక్షుడు గిర్కటి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

పెద్దఅడిశర్లపల్లి: మండలంలోని అంగడిపేట ఎక్స్‌రోడ్ వద్ద ఏప్రిల్ 3 న నిర్వహించనున్న పెద్దఅడిశర్లపల్లి మండల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కోరారు. గురువారం ఆత్మీయ సమ్మేళన ఏర్పాట్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ మరోసారి విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఘట్‌నెమళిపురం గ్రామంలో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వల్లపురెడ్డి, టీవీఎన్ రెడ్డి, నర్సింహ, పరమేష్, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, కర్ణయ్య, బొడ్డుపల్లి కృష్ణ తదితరులున్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం


కేతేపల్లి : బండపాలెంలో సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

కేతేపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని బండపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి దేశమంతా కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటోందన్నారు. కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, కేతేపల్లి, నకిరేకల్ జెడ్పీటీసీలు బొప్పని స్వర్ణలతసురేష్, ఘాద ధనలక్ష్మి, స్థానిక సర్పంచ్ వంగూరి జయమ్మ ప్రసాద్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, నాయకులు కానుగు యాదగిరి, జి.సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ బలోపేతానికి కృషిచేయాలి
కట్టంగూర్ : బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం మండలంలోని నారెగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి యువత నార్కట్‌పల్లిలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తరాల బలరాములు, మండల అధ్యక్షుడు ఏడుకొండలు, చిట్యాల రాజిరెడ్డి, మల్లేష్, ఏ సైదులు, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో సిరిశాల స్వామి, నవీన్, యాదగిరి, రామలింగం, కడమంచి నరేష్, నర్సింహ, పర్వతం ఆంజనేయులు, దశరథ, కిరణ్, కాటమరాజు ఉన్నారు.

సీపీఎంలోనే కొనసాగుతా..

వేములపల్లి : మండలంలోని సల్కునూరు గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు, మాజీ ఎంపీటీసీ అంకెపాక సైదులు బుధవారం బీఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తిరిగి గురువారం ఉదయం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సమక్షంలో సీపీఎంలో చేరారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ 22 సంవత్సరాల నుంచి తాను కమ్యూనిస్టు పార్టీలో పనిచేశానని, ఇక మీదట ప్రాణం ఉన్నంతవరకు సీపీఎంలోనే కొనసాగుతానని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యుడు రొండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రామగిరి రామాలయంలో కల్యాణ వేడుకలు


పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి దంపతులు


స్వామి అమ్మవార్లను ఊరేగింపునకు తీసుకెళ్తున్న భక్తులు

రామగిరి(నల్లగొండ): రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన నల్లగొండ జిల్లా కేంద్రంలోని రామగిరి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా గురువారం శ్రీసీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. భక్తుల కోలాహలం, వేద పండితుల మంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల నడుమ ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన కల్యాణఘట్టం మధ్యాహ్నం 1 గంటలకు ముగిసింది. ముందుగా సీతారాములను పట్టు వస్త్రాలు, ఆభరణాలతో అలంకరించి వధూవరులుగా తయారు చేశారు. ఆలయం నుంచి కల్యాణమూర్తులను మేళతాళాలతో ఆలయం ముందు ప్రత్యేకంగా అలంకరించిన మండప ప్రవేశంతో కల్యాణఘట్టం ప్రారంభమైంది. అభిజిత్ లగ్నమున సీతాదేవి శిరస్సుపై జీలకర్ర బెల్లం ఉంచి కల్యాణ ఘట్టాన్ని కమనీయంగా జరిపారు. స్వామికి కంకణధారణ చేశారు. అనంతరం మంగళసూత్రాన్ని కల్యాణ మండపంకు నాలుగు దిక్కుల ఉన్న భక్తుల చేతులకు అందించారు. అనంతరం అర్చకులు అమ్మవారి మెడలో మాంగళ్యధారణ గావించారు. ఆలయ గర్భగుడి నుంచి తలంబ్రాలను తీసుకొచ్చి ఉత్సవ మూర్తులకు పోశారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీగా తలివచ్చి కనులారా తిలకించి పరవశించిపోయారు. రాత్రి హనుమత్‌సేవ కార్యక్రమం నిర్వహించారు.

కల్యాణంలో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే దంపతులు
రామగిరి రామాలయంలో జరిగిన సీతారాముల కల్యాణమహోత్సవానికి కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి దంపతులు, ఎస్పీ అపూర్వరావు హాజరయ్యారు. అంతకు ముందు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి నివాసం నుంచి మంగళవాయిద్యాల నడుమ తలంబ్రాలు, పట్టువస్త్రాలను రామాలయానికి తీసుకొచ్చి స్వామి అమ్మవార్లకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, కౌన్సిలర్ యామ కవితాదయాకర్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చకిలం వేణుగోపాలరావు, ఈఓ జె.జయరామయ్య, ఆలయ అర్చకులు పవన్‌కుమారాచార్యులు, సముద్రాల యాదగిరాచార్యులు, శఠగోపాలాచార్యులు, రఘునందనభట్టార్, రంగనాథచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు యాట జయప్రద, పాదం ప్రియాంక, మిర్యాల స్వామి, మామిండ్ల హనుమంతు, కక్కిరేణి లక్ష్మీనారాయణ, శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.


మాంగళ్యధారణ గావిస్తున్న అర్చకుడు


తలంబ్రాలు పోస్తున్న అర్చకులు